



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 176 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 27 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్







## భారీ వర్షాలపై సిఎం

# రేవంత్ సమీక్ష

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క రవీంద్రభారతిలో బతుకమ్మ ఉత్సవాలకు హాజరు

హైదరాబాద్,సెప్టెంబర్26

(సమయజ్యోతి):

మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. సొంత ఇంట్లో ఆడపడచుకు న్యాయం చేయలేని వారు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.



## విమర్శలతో పాపాలను కడక్కోలేరు

### ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్26

(సమయజ్యోతి):



బిఆర్ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి.తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):



సిఎం రేవంత్ వైఖరి వల్లే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడి దారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరి స్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు- చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ- కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ- మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

### ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

### భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

వాషింగ్టన్,సెప్టెంబర్26(సమయజ్యోతి):



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోల్స్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక-బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయిం చింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్ను మూశారు. ఆయన మృతితో జూబ్లీ హిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్య మైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్ ను ఎన్నికల సంఘం విడుదల చేయ నుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లా డారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిం దన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

### ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



న్యూఢిల్లీ/పాట్నా,సెప్టెంబర్26(సమయజ్యోతి):

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది.

## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

హైదరాబాద్,సెప్టెంబర్26

(సమయజ్యోతి):



నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు.

## కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం - మహేశ్ కుమార్ గౌడ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్26

(సమయజ్యోతి):



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# హైడ్రా చర్యలతో చెరువులకు కళ

## బతుకమ్మ కుంటకు దక్కిన మోక్షం

**హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):**

హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను అమలు చేస్తోంది. బతుకమ్మ కుంటను రక్షించడం ఓ పెద్ద విజయంగా చూడాలి. నిజానికి శుక్రవారం ఇది ప్రారంభం కావాల్సి ఉన్నా వర్షాల కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే అనేక చెరువులకు హైడ్రా విముక్తి కలిగించింది. అనేక ఆక్రమణలను తొలగించింది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్‌ఆర్‌ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్‌ఆర్‌ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్‌ఆర్ ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచు కున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్‌ఆర్‌ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. ఎన్‌ఆర్‌ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## జయంతి సందర్భంగా కెటిఆర్ నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు- చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని ఎక్స్ వేదికగా వెల్లడించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి (చిట్యా) ఐలమ్మ గారు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు- చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఐలమ్మ గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారు. పాలకుర్తి మార్కెట్ యార్డుకు ఐలమ్మ పేరు పెట్టారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు' అని కేటీ-ఆర్ టీ-÷-వట్ చేశారు.

# ఓజి సినిమా టిక్కెట్ ధరల పెంపు వీల్లేదు

## సింగిల్ జడ్జి ఆదేశాలను సమర్థించిన హైకోర్టు

**హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):**

పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన 'ఓజీ' మూవీ టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టిక్కెట్ ధలు పెంచేందుకు నిరాకరించింది.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమాకు తెలంగాణ హైకోర్టు మరోసారి షాకిచ్చింది. రివ్యూ తర్వాత కూడా పెంపునకు న్యాయస్థానం అంగీకరించలేదు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్లను పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే కొనసాగుతాయని స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే అక్టోబర్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది. టికెట్ రేట్లు- ఎందుకు పెంచాలని అనుకున్నారో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఇటీ-వల విచారణ జరిపిన సింగిల్ బెంచ్.. 'ఓజీ' బెనిఫిట్ షోల ద్వారా వచ్చే రాబడిని వీధి పిల్లలు, అనాథల సంక్షేమం కోసం ఖర్చు చేస్తారా? అని నిలదీసింది. 'ఓజీ' బెనిఫిట్ షోలను, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపుదలను నిలిపివేస్తున్నట్టు- ప్రకటించింది. 'ఓజీ' సినిమా టికెట్లను 18 ఏండ్లలోపు వారికి విక్రయించ కుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌తోపాటు- 'ఓజీ' చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్‌కు నోటీ-సులు జారీచేస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బీ మల్లేశ్ యాదవ్ పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. 'ఓజీ' యూనిట్ తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. రివ్యూ పిటిషన్‌పై ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

## బీర్ల ఐలయ్యవి పార్టీ వ్యతిరేక చర్యలు మండిపడ్డ మరో ఎమ్మెల్యే సామేలు

**యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్26(సమయజ్యోతి):**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు మానుకుని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేసుకోవాలన్నారు. భువనగిరిలో మీడియాతో మందుల సామేల్ మాట్లాడారు. మదర్ డైరీ ఎన్నికల్లో తమ జిల్లా నాయకులు కొంతమంది బీఆర్‌ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు- ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ మీకు బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొందపెట్టవద్దన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య తన పదవులకు రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని బొందపెట్టె- ప్రయత్నం చేస్తున్నట్లు- మండిపడ్డారు. రేమదర్ డైరీ ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చైర్మన్లను వేడుకుంటున్నట్లు- చెప్పారు. ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

## ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్26 (సమయజ్యోతి):**

బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం



చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీ-యాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవిత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే

# హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద

## -మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం-మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు

**హైదరాబాద్,సెప్టెంబర్26 (సమయజ్యోతి):**

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రా బాద్ తదితర ప్రాంతాల్లో రహ దారులు జలమయమయ్యాయి. జంట జలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉద్రుతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహ నాలను.. పోలీసులు, రెవెన్యూ అధి కారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేట లోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు. ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచి పోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాక పోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచి రేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తల నొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమిం చేందుకు నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉల్లి దండతో షర్మిల యాత్ర

## -సిఎం చంద్రబాబును కలిసేందుకు యత్నం-అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,సెప్టెంబర్26(సమయజ్యోతి):**

రైతు సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేస్తానని బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో 'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. రైతుల గురించి ఎవరూ ఏపీలో మాట్లాడటం లేదు. ఒకప్పుడు రైతు గురించి వైఎస్ రాజశేఖర రెడ్డి పట్టించుకున్నారు. రాజశేఖర రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారు. రైతులు ఆత్మహత్యల విషయంలో ఏపీ 3వ స్థానంలో ఉంది. ఏపీలో రైతుకు అసలు భరోసానే లేదు. మాటలే చెపుతున్నారు కానీ ఏమీ చేయడం లేదు. మిర్చి, పొగాకు, జొన్న, పత్తి రైతులకు గిట్టు-బాటు- ధర రావడం లేదు. ఉల్లిపాయకు 1200 రూపాయలు ఇస్తామన్నారు, 400 కూడా మార్కెట్ ధర రావడం లేదు. ఉల్లి పంట పారబోసుకుంటు-న్నారు. అసెంబ్లీకి వెళ్ళకుండా, సీఎం చంద్రబాబును కలవకుండా మమ్మల్ని అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు. చంద్రబాబుకు మెమొరాండం ఇవ్వాలి, పోలీసులు ఓవరాక్షన్ చేసి అడ్డుకోవద్దు. యూరియా కూడా తెచ్చుకునే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మర్వలేనిది

## :జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 26.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మహా నందీశ్వ రుడి సన్నిధిలో కాకతీయ టూర్స్ మిత్ర బృందం

సమయజ్యోతి ప్రతినిధి నంద్యాల

నంద్యాల జిల్లా మహా నంది లో ఉన్న శ్రీ నందీశ్వర స్వామి ఆలయం ని ఉమ్మడి వరంగల్ జిల్లా కి కాకతీయ టూర్స్ టీచర్స్ హైదరాబాద్ గాజుల రామారం వాసులు దర్శించు కున్నారు దేశం లోన్ అతి పెద్ద నందిగా పేరు గాంచింది కామేశ్వరి సహిత నందీశ్వర స్వామి కోదండ రామాలయం ను దర్శించు కుని ప్రత్యేక పూజలు చేసారు నవ నందులలో ప్రథమ నంది నాగ నంది సోమ నంది శివ నంది కృష్ణ నంది గరుడ నంది మహా నంది వినాయక నంది సూర్య నంది ప్రాధాన్యత తెలుసుకుని తన్మయత్వం పొందారు ప్రతి ఒక్కరు చూడదగ్గ ప్రదేశం మహా నంది అని సభ్యులు కామిడి సతీష్ రెడ్డి లింగం పల్లి నర్సింగ రావు అన్నారు శ్రీశైలం నుండి నల్ల మల్ల అడవుల గుండా ఘాట్ రోడ్ లో సుమారు 190 కిలో మీటర్ల ప్రయాణం సంతోషాన్ని నింపింది అని మధ్యలో దోర్నాల పెద్ద రావీడు మార్కాపురం కంభం ద్వారా ప్రయాణం సాగిందని బారీ వర్షం లో కూడా మధ్యలో ట్రాఫిక్ జామ్ అయిన ప్రకృతి మధ్య ఉల్లాసం ను నింపిందని వారు అన్నారు నంద్యాల లో నందవనం లోని చౌడేశ్వర స్వామి ఆలయం ను దర్శించు కున్నారు ఈ విహార యాత్రలో భూక్యా బాబు రెడ్డి తంగెళ్ల రాజీ రెడ్డి కామిడి శ్రీధర్ రెడ్డి బండి రాజేంద్ర ప్రసాద్ రావుల సంపత్ రెడ్డి వొల్లాల అశోక్ గౌడ్ మారం దేవేందర్ రెడ్డి మారం దేవేందర్ రెడ్డి మరియు హైదరాబాద్ గాజుల రామారం వాసవి క్లబ్ ప్రతినిధులు దమ్మాల కమల సంయుక్త వర్షిత తమ్మన నిర్మల ఈశ్వర్ రావు చైతన్య లేఖన పాల్గొన్నారు



# చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణా రాష్ట్రం

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సాధించు కున్నామని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని రామచంద్రాపురంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించిన ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకుని తెలంగాణా రాష్ట్రం సాధించుకున్నామన్నారు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మను ఉక్కు మహిళ అంటూ కొనియాడారు ఆమె ఆశయాలకు అనుగుణంగా 11 యేండ్లుగా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి బిజెపి నాయకులు ఈర్ల రాజు రజక సంఘం అధ్యక్షులు నర్సింలు ప్రభు సాయికిరణ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు





# తుది దశ పనులు పూర్తి చేయాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తుది దశ పనులను పూర్తి చేయాలని, తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంకా మిగిలి ఉన్న వైరింగ్, పెయింటింగ్, ఇతర పనులను ఈ సెలవులు ముగిసేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన బోర్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, సిరిసిల్ల మంజుల, గోషిక తార, దోమల లత, రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత, సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా, కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. “మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి” వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. లిసీసీ రోడ్డు వేయాలిఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం – రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.



# ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ గీత ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కనికరం గంగాధర్, డిసిసి డెలిగేట్ తమ్మి కపిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి అరుట్ల రమేష్, ఉపాధ్యక్షులు జక్కా రాజలింగం, నాయకులు చాట్ల నరేష్, చేని నగేష్, పెనుగొండ హనుమంత్, ఆడేపు రవీందర్, బూపి నర శీను, మేక నరేందర్, చిలువేరి లక్ష్మీనారాయణ, షేర్ల ప్రశాంత్, చిలుకా దిలీప్, చిలుక దశరథ్ పాల్గొన్నారు



# ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయి, మాట్లాడారు. ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న గ్రూప్ లకు సంబంధించి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కళాశాల లోని లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం డాక్టర్, ఇంజనీర్ కాకుండా లాయర్, ఆర్కిటెక్, టీచర్, బిజినెస్ మ్యాన్ ఇతర రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ భవిష్యత్తు కోసం శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇంట్లో చదివించాలని తెలిపారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో జూనియర్ కళాశాలలు మరింత బలపడి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. కళాశాలలో గదులు ఇతర సమస్యలను తాను పరిష్కరి స్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతిరోజు కళాశాలలో జరిగే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని రాసుకొని వాటిని నిరంతరం సాధన చేయాలని తెలిపారు. అధ్యాపకులు అందరూ ఎప్పటికప్పుడు ముగుస్తున్న పాఠ్యాంశాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరూ ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు.




### ప్రభుత్వానికి ప్రతిపాదనలు

కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కలెక్టర్ సూచించగా, కళాశాలలో శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ , విద్యార్థులకు ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం, తదితర సమస్యలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తరగతి గదుల్లో అవసరమైన డెస్క్ లను వెంటనే సమకూరుస్తామని, ఆన్ అకాడమీ కోసం అవసరమైన డిజిటల్ బోర్డులు త్వరలోనే వస్తాయని, శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని, త్వరలోనే నిర్మాణం చేపడుతామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో మైదానం, ఆవరణను కలెక్టర్ పరిశీలించారు. గడ్డి, పిచ్చిమొక్కలు శుభ్రం చేయించాలని ఎంపీడీఓ సత్తయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసిల్దార్ సుజాత, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం.

# సామాజిక న్యాయ సాధనే "కొండా లక్ష్మణ్ బాపూజీ". లక్ష్యం.




భారత స్వాతంత్ర సమర యోధుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీమంత్రి , రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ గౌరవ పురస్కారాలు పొందిన మహానేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. పోరాటం, సాహసం, ధైర్యం, పట్టుదల, త్యాగం, అంకితభావం, ఉద్యమ స్ఫూర్తి, పాలనాదక్షత, ప్రజాహిత సేవ, విలక్షణమైన నాయకత్వ లక్షణాలు గల సమ్మేళనమే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ..స్వాతంత్ర సమర స్ఫూర్తి గల ఆయన పెత్తందారి, దోపిడి సామాజిక వ్యవస్థ పై తిరుగుబాటు చేశాడు. దోపిడీకి గురవుతు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన నాయకుడు. క్విట్ ఇండియా ఉద్యమం కు అనుగుణంగా హైదరాబాదులో సత్యాగ్రహ కార్యక్రమాలు నిర్వహిస్తూ, హైదరాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం కావాలని ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప ధైర్యశాలి. ఆ ప్రజా ఉద్యమంలో పాల్గొన్నందుకు కు 13 సార్లు అరెస్ట్ వారెంట్లు నాటి ప్రభుత్వం జారీ చేసినా భయపడలేదు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న తెలంగాణ గిరిజన ప్రాంతమైన పూర్వ ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుతం కొమురం భీం ఆసిఫాబాద్) లోని వాంకిడి గ్రామం లో పద్మశాలి సామాజిక వర్గం లో జన్మించాడు. తన మూడు సంవత్సరాల వయసులో తల్లి మరణించింది. రాజు రామ ఘర్ లో బాల్యము గడిపిన ఆయన ప్రాథమిక విద్యను ఆసిఫాబాద్ లో, తన 20వ ఏట మిడిల్ స్కూల్ పాసై, 23 వ సంవత్సరం మెట్రిక్యులేషన్ పాస్ అయ్యాడు. 25వ ఏట హైదరాబాదులో న్యాయ వాద కోర్సు పాసై న అనంతరం 1945 లో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. తన జీవిత భాగస్వామి డాక్టర్ కొండ శకుంతలాదేవి. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. తన కుమారుడు ఒకరు భారత వైమానిక దళం లో ఉంటూ దేశ సేవలో వీర మరణం పొందాడు.

హైదరాబాదులోని సచివాలయానికి సమీపంలో హుస్సేన్ సాగర్ తీరాన (ప్రస్తుతం నెక్లెస్ రోడ్) భూమి కొని జలదృశ్యం అనే పేరుతో గృహం నిర్మించుకొని అందులో నివసించే వాడు. కానీ 2002లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయగా, కోర్టుకు వెళ్లిన ఆయనకు కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చింది. అతని అంత్యక్రియలు సైతం సెప్టెంబర్ 21, 2012లో జలదృశ్యం లోనే జరిగాయి.స్వాతంత్రోద్యమ కాలంలో 1941 లో మహాత్మా గాంధీతో కలిసి, ఆయన అడుగు జాడల్లో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. అలాగే దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత హైదరాబాద్ సంస్థానం నిజాం ప్రభువు ఆధీనంలో ఉన్న క్రమంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 1947 - 48 మధ్యకాలంలో ఉద్యమానికి నాయకత్వం వహించాడు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని 1947 డిసెంబర్ 4న నిజాం నవాబు మీద బాంబు విసిరిన నారాయణ రావు పవార్ బృందంలో లక్ష్మణ్ బాపూజీ కూడా నిందితుడు. అజ్ఞాతంలో ఉండి తన ప్రాణాలు కాపాడుకున్నాడు.

1952-69 మధ్య కాలంలో జరిగిన నాన్ ముల్కీ ఆందోళనలో పాల్గొన్నారు.

### రాజకీయ జీవితం-కీలకపాత్ర"

ఆనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పై ప్రభుత్వం విధించిన నిర్బంధం తొలగించిన తర్వాత 1945 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత 1952 వ సంవత్సరం లో జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైనాడు. 1957 లో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడు కావడం వల్ల, పద్మశాలి సామాజిక వర్గం అధికంగా ఉన్న నల్గొండ జిల్లా కు, మారి 1957లో చిన్న కొండూరు, (ప్రస్తుతం భువనగిరి) నియోజకవర్గం నుండి గెలిచి 1957-60 మధ్యకాలంలో నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా , ఆ తర్వాత 1960-62 మధ్యకాలంలో దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్, లఘు పరిశ్రమలు, చేనేత , టెక్స్టైల్ శాఖ మంత్రిగా, పదవులు నిర్వహించి ఆ శాఖ లకు వన్నె తెచ్చాడు.1967-69 కాలంలో కాసు. బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వం లో కార్మిక మరియు సమాచార శాఖ మంత్రిగా రెండు పర్యాయములు కేబినెట్ మంత్రిగా ప్రశంసనీయమైన పదవులు నిర్వహించి అందరి మన్ననలు పొందిన ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్.

1962 లో మును గోడు నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా విఫలమయ్యాడు. కానీ 1967-72మరియు 1972-78 వరకు రెండుసార్లు భువనగిరి అసెంబ్లీ కి ఎన్నికయ్యాడు. నాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎంపిక సమస్య వచ్చినప్పుడు కూడా దామోదరం సంజీవయ్య గారిని అభ్యర్థిగా నియమించడంలో తన స్వగృహ మైన జలదృశ్యం లో లో సమావేశమైనప్పుడు సంజీవయ్యను ముఖ్యమంత్రిగా ప్రకటించడంలో తన పాత్ర ముఖ్యమైనది. నిమ్న వర్గాలకు ,అన్యాయాలను, వ్యతిరేకతను ఎదుర్కొని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినీ , ముఖ్యమంత్రిగా చేయడం అనేది దేశం లో నే చారిత్రక సంఘటనగా చెప్పవచ్చును. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కాలంలో ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా ,1969 మార్చి 27న తన మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. ఉప ముఖ్యమంత్రి పదవి అవకాశాన్ని దిక్కరించి తెలంగాణ ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప తెలంగాణ వాది గా చెప్పవచ్చును.

ఆ తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో తెలంగాణ సాధన సమితి లో క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ, నవంబర్ 2, 2008 న తెలంగాణ రాష్ట్ర హోదా కావాలని గట్టిగా డిమాండ్ చేశారు. తెలంగాణలో ధైర్యము, పట్టు వదలకుండా నాలుగు దశాబ్దాల పాటు అధికారానికి దూరంగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధన కే నిత్యం శ్రమించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.

### వెనుకబడిన వర్గాల అభివృద్ధి కై -ఉద్యమం

హైదరాబాద్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు సంఘాన్ని స్థాపించాడు. బొజ్జం నరసింహులు సహకారంతో 1950 సంవత్సరంలో స్థాపించి బలహీన వర్గాల ఉద్యమానికి నాయకుడిగా గణనీయమైన కృషి చేశారు. వెనుకబడినవర్గాల స్థితిగతులను మెరుగు పరచుటకు నియమించిన "కాక -కాలేల్కర్ "కమిషన్ రాష్ట్ర పర్యటన సందర్భంలో ముఖ్య పాత్ర పోషించాడు. బీసీల తో పాటు ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ హక్కుల పరిరక్షణ కు , సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటం చేశాడు. అనంతరాము కమిషన్, మురళీధర్ కమిషన్ లు బీసీల కొరకు చేసిన సిఫార్సుల అమలుకు , సర్దార్ గౌతు లచ్చన్న తో పాటు అనేకమందిని ఐక్యపరచి 1986 లో బి సి ల సభ తిరుపతి లో ఏర్పాటు చేసి ,విజయవంతం చేయడం లో ఎన లేని కృషిచేసిన బాపూజీకి గుర్తుగా ఆ సభా వేదిక కొండా లక్ష్మణ్ బాపూజీ కి "ఆచార్య"అనే బిరుదును ప్రధానం చేసింది.

### వృత్తిదారుల కోసం-సహకార ఉద్యమం

ఒకవైపు దేశ స్వాతంత్ర్యానికి పోరాటం చేస్తూనే, మరోపక్క వృత్తిదారుల దయనీయ స్థితిగతులను, మెరుగు పరచుటకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు సహకార ఉద్యమాన్ని చేపట్టి, గ్రామ, గ్రామాన సహకార సంఘాలను నెలకొల్పాడు. అంతటితో తృప్తి చెందక, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేసాడు. బాపూజీ యుక్త వయసులో ఉన్న కాలం నుండి సామాజిక, సాంఘిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే, తన సామాజిక వర్గమైన చేనేత కార్మికుల సంక్షేమానికి గ్రామీణ కుటీర పరిశ్రమల స్థాపనకు విశేషమైన కృషి చేశాడు. గీత, మత్స్య, కుమ్మరి, వడ్రంగి, కంచరి, చర్మకారులు, మేదరి, ఉప్పర, ఇతర వృత్తుల వారికి సహకార సంఘాలను నెలకొల్పి వృత్తిదారుల ఆర్థిక పురోభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషి చేశాడు.మహాత్మ పూలే, అంబేద్కర్ అందించిన ఆలోచన బడుగు బలహీన వర్గాలను ఏకం చేసే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నాయకుడు. తన జీవితం బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమని చెప్పవచ్చును.

ముక్కుసూటి స్వభావం, నాయకత్వ పటిమ, సమర్థతను బట్టి రెండు సందర్భాల్లో ముఖ్యమంత్రి పీఠానికి ముందున్నా కూ డా కాంగ్రెస్ లోని అంతర్గత రాజకీయాల కారణంగా ముఖ్యమంత్రి కాలేకపోయాడు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకించిన సందర్భంలో అసంతృప్తిగా ఉన్న ఆయన 1987లో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశాడు.హైదరాబాదులో అఖిలభారత పద్మశాలి సంఘం ఏర్పాటులో ముఖ్య పాత్ర వహిస్తూ, తెలంగాణలో చేనేత సహకార సంఘాల స్థాపనకు, పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేశాడు.

ఆయనకు గుర్తుగా తెలంగాణ ప్రభుత్వం 2014 లో హైదరాబాదులో ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని, శ్రీ కొం డా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చరల్, విశ్వవిద్యాలయంగా ప్రకటించింది. ఆయన పుట్టిన రోజు , సెప్టెంబర్ 27 న ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2009-12 మధ్య తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, చలిని సైతం లెక్కచేయకుండా ఆయన 97 సంవత్సరాల వయస్సులో కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసిన నిఖార్సైన గొప్ప తెలంగాణవాది బాపూజీ ..

### అవార్డులు:

1963 హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ వజ్రోత్సవాల సందర్భంగా సహకార రత్న గోల్డ్ మెడల్ అమెరికా బయోగ్రాఫికల్ ఇనిస్టిట్యూట్ వారి డిస్టింగ్విస్ట్ లీడర్ షిప్ గోల్డ్ మెడల్. 2002 సంవత్సరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డ్ ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఫిలాన్ త్రఫి అవార్డు.స్పెయిన్ దేశానికి చెందిన ఆల్బర్ట్ స్విట్టర్ అంతర్జాతీయ ఫౌండేషన్ వారి బంగారు పతకం.ఆస్ట్రేలియా అండ్ ఏసియా సివిల్ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ సిడ్నీ వారి డిస్టింగ్విస్ట్ ఫెలోషిప్ 2010 అవార్డ్ ను అందుకున్నాడు.

శ్రీ బాపూజీ లాంటి సామాజిక ఉద్యమ నాయకులు అరుదుగా కనిపిస్తారని, చెప్పవచ్చును వారి ఆశయసాధనకు భావ చైతన్యం, సామాజిక ఉద్యమకారులు వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి జిల్లా కేంద్రంలో బాపూజీ విగ్రహాలను నెలకొల్పు టకు కృషి చేయాలి. తను నివాసస్థలమైన జల దృశ్యాన్ని మ్యూజియంగా మార్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు...

కామిడి సతీష్ రెడ్డీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.
(సెప్టెంబర్ 27ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా)...తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు




# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై నవీద్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని కరెంటు స్తంభాలు ముట్టుకోవడం కానీ,వాటి కింద నిలబడడం కానీ చేయకూడదని అలాగే గ్రామాల్లోని శిథిలావస్తు చేరిన ఇండ్లలో ఉండకూడదని, రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి

## నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజన్న? సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లో నివసిస్తున్న షేక్ ఇబ్రహీం అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ శ్రీధర్ చారి చంద్రశేఖర్ రామిశెట్టి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ కమలాపూర్.**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు మన రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ మరియు శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రైతులను ఏకం చేసి సాయుధ రైతంగ పోరాటం చేసిన వీర వనిత అని, నిజం నిరంకుశ రజాకారుల భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత చాకలి ఐలమ్మ , ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేస్తూ ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ అంకిత సాంబయ్య, కమలాపూర్ రజక సంఘం అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, రాకేష్, సాంబయ్య, సురేష్ , కోడెపాక రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సరదాగా టేబుల్ టెన్నిస్ ఆడిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సరదాగా టేబుల్ టెన్నిస్ ఆడి, క్రీడాభిమానాన్ని చాటారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జిమ్ ను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీవైఎస్ఓ రాందాస్ పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లా... ఉత్తమ పనితీరుకు అవార్డుల పంట

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్**

**బ్యూరో సెప్టెంబర్ 26.**



నిర్మల్ జిల్లా గత కొన్ని రోజులుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో గొప్ప గొప్ప అవార్డులు సాధిస్తూ వస్తుంది. జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా విరాజిల్లుతుంది. జిల్లా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరుతో ఎంతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది. దీనంతటికి జిల్లా అధికారుల కార్యదీక్షనే కారణం. ముఖ్యంగా ఏడాది కాలంలో మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. జల్ సంచాయ్ – జన భాగిధారి, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలు, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు జిల్లాకు దక్కడం గర్వించదగ్గ విషయం.

**జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో ఉత్తమ స్థానం లో నిలిచిన నిర్మల్ జిల్లా.**

భూగర్భ జలాల సంరక్షణలో భాగంగా చేపట్టిన జల్ సంచాయ్ – జన భాగిధారి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న చర్యలకు గాను నిర్మల్ జిల్లా దేశవ్యాప్తంగా అపార ఖ్యాతి గడించింది. వర్షపు నీటి సంరక్షణ, మెరుగైన ప్రజల భాగస్వామ్యంలో భాగంగా నిర్దేశించిన అన్ని పనులు పకడ్బందీగా పూర్తిచేసినందుకు గాను కేటగిరి – 2 లో జిల్లాకు జాతీయ స్థాయిలోనే రెండో ర్యాంకు సాధించి, కోటి రూపాయల నగదు బహుమతి సొంతం చేసుకుంది. ఇది జిల్లాకు ఎంతో గర్వకారణం. ఈ కార్యక్రమం ప్రతిపాదించిన నాటినుంచి అధికారులు ప్రజల భాగస్వామ్యంతో పనిచేశారు. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజలాల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్డ్యాంల నిర్మాణం, వాటికి మరమ్మత్తులు చేపట్టి, భూగర్భజలాలను సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాలన్నీ దేశవ్యాప్తంగా ఉన్నతాధికారుల మెప్పు పొందాయి. ఈ కార్యక్రమాలలో ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడంతో ఈ విజయం సొంతమైంది. దేశ వ్యాప్తంగా నిర్మల్ జిల్లా రెండో ర్యాంకులో నిలవడం ఎంతో గొప్ప విషయం. ఇది అధికారుల కృషి, నిబద్ధతకు, ప్రజల భాగస్వామ్యానికి కొలమానం.

**పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ విజయంతో పెరిగిన జిల్లా ఖ్యాతి.**

ఇటీవలి నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా పెంబి బ్లాకు జాతీయస్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచినందుకు కాంస్య పతకం లభించింది. దీంతో జిల్లా పేరు మరొక్కసారి దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడిచింది. నీతి అయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అత్యంత వెనుకబడిన 500 మండలాలను ఎంపిక చేసింది. జిల్లాలోని పెంబి బ్లాకు ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఒక బ్లాకు గా ఎంపికైంది. ప్రభుత్వం ఈ బ్లాకుల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఎంపిక కాబడిన పెంబి బ్లాకులో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలతో అధికారులంతా ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికై కృషి చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా. మూడు నెలల పాటు అభివృద్ధి కార్యక్రమాలు యజ్ఞంలా నిర్వహించారు. వ్యవసాయ, వైద్య, విద్యా, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, తదితర శాఖల అధికారులు త్రైమాసిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం విషయాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మధుమేహం, రక్తపోటు, పోషక లోపాల నివారణ అంశాల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఆరు సూచికలలో భాగంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమ అమలుకు ముందు, తర్వాత చూసుకుంటే గుణాత్మక మార్పులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చేపట్టిన కృషికి గాను, జాతీయస్థాయిలోనే మెరుగైన ఫలితాలను సాధించి నాలుగవ స్థానంలో నిలిచింది. ఇందుకుగాను కాంస్య పతకం లభించింది. ఇప్పుడు ఈ పెంబి మండలం ఆకాంక్షిత మండలం నుంచి మార్గదర్శక మండలంగా మారింది. పెంబి బ్లాకు జాతీయ స్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచింది.

**ఉత్తమ పర్యాటక ప్రాంతంగా నిలిచిన నిర్మల్.**

ఉత్తమ హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్ గా నిర్మల్ జిల్లా నిలిచింది. 27 సెప్టెంబర్, 2024 న, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొయ్య బొమ్మల పునరుజ్జీవనానికి, హస్తకళలు కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలకు గాను బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు లభించింది. ఈ అవార్డులు, రివార్డులే కాకుండా, రాష్ట్రస్థాయిలోనూ పలు శాఖల పనితీరులో నిర్మల్ జిల్లా ఉత్తమ స్థానంలో నిలుస్తూ వచ్చింది. ఈ ఫలితాలన్నీ అధికారుల కృషికి, నిదర్శనం. ఈ ఉత్తమ ఫలితాలు భవిష్యత్తులో వివిధ శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి ఎంతగానో స్ఫూర్తిని నింపుతున్నాయి.

**అవార్డులు జిల్లాకు గర్వకారణం.**

“గడిచిన ఏడాది కాలంలోనే జిల్లాలోని వివిధ శాఖల్లో చేపట్టిన పనులకు మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు లభించాయి. ఇది జిల్లా అధికారుల కృషి, నిబద్ధతకు నిదర్శనం. జిల్లా చరిత్రలో మైలురాయి. పలు రంగాల్లో ఎన్నో విజయాలు సాధించేలా ప్రోత్సహించిన జిల్లా పూర్వపు ఇన్ చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లకు ధన్యవాదాలు. వీరి ప్రోత్సాహం మరువలేనిది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అందరూ కలసి నీటి సంరక్షణలో చేసిన కృషికి గాను జల్ సంచయ్ %-% జన భాగిధారి కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్ లభించింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. కొద్దిరోజుల క్రితమే నీతి ఆయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో చేపట్టిన పనులకు గాను జాతీయస్థాయిలోనే నాల్గవ స్థానం లభించింది. కాంస్య పథకం రావడం గొప్ప విషయం. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో చేపట్టిన పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కొయ్య బొమ్మల పరిరక్షణలో భాగంగా చేపట్టిన చర్యలకు గాను, నిర్మల్ జిల్లా బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును సొంతం చేసుకుంది. ఇలా ఎన్నో అవార్డులు, రివార్డులు జిల్లాకు లభించడం సంతోషకరమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని రంగాల్లో జాతీయస్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తాం. ప్రజలందరినీ అన్ని కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం చేస్తాము. ప్రజలకు, అధికారులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు, శు భాకాంక్షలు.” అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూరు పట్టణంలో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్, సొసైటీ చైర్మన్ కాపెల్లి చిన్న ముత్తెన్న, డైరెక్టర్ వాసు, ఆలూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్, నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, కౌన్సిలర్ హన్మాండ్లు, ధ్పట్టణ యూత్ అధ్య క్షులు విజయ్, నాయకులు జిమ్మి రవి జితేందర్, సాయినాథ్ ,ఫాయీమ్ భాయ్,కొట్టాల మోహన్, నారాయణ, చిక్కు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు నిర్వహించారు.మీర చంద్రశేఖర్ మాట్లాడుతూ విసునూరి దేశముఖ్ రాపాక రామచంద్రరెడ్డిని ఎదిరించిన దీర వనిత, ఈ భూమి నాది, ఈ పంట నాది, దొరఎవ్వడు అంటూ దొర గుండెల్లో వణుకు పుట్టించిన నిప్పు కణిక, తన చేతికొచ్చిన పంటను ఇంటికి చేర్చి విజయం సాధించిన వారి పోరాట స్ఫూర్తి ఆదర్శమని తెలుపుతూ వారి ఆశయ సాధన కోసం కృషి చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రాజేష్, రమేష్, వినేష్, బాలకిషన్, అశోక్, ముత్యం, భూమేష్, వంశీ, గణేష్, నర్సయ్య పాల్గొన్నారు.



# అంకాపూర్ లో డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

## లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 26 :**

ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, 92 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. పండుగ వాతావరణం నడుమ శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. సుదీర్ఘ కాలం నుండి వేచి చూస్తున్న డబుల్ బెడ్రూం ఇంటి కల సాకారం కావడంతో లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆదర్శ గ్రామం అంకాపూర్ నుండి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోందని, రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఆధునిక వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న అంకాపూర్ గ్రామ రైతులు, మరింత ప్రగతి సాధించేలా చొరవ చూపాలన్నారు. అధిక దిగుబడి, నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేలా ఈ ప్రాంత రైతాంగానికి ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. జిల్లా రైతులు కూడా సాంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే పరిమితం కాకుండా, పంట మార్పిడి పద్ధతులను పాటించాలని, నూతన వంగడాల దిశగా దృష్టిని కేంద్రీకరిస్తూ అంకాపూర్ కు మరింత వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, తన స్వగ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కోసం ప్రత్యేక చొరవ చూపడం జరిగిందని అన్నారు. అర్హులైన మిగతా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అంకాపూర్ తరహాలోనే జిల్లాలోని మిగిలిన అన్ని సెగ్మెంట్లలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తామన్నారు. వీటి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు అక్కడక్కడా వివిధ దశలలో నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పెండింగ్ నిర్మాణ పనులను లబ్ధిదారుల ఆధ్వర్యంలోనే పూర్తి చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ, అందుకు అయ్యే వ్యయాన్ని నేరుగా లబ్ధిదారులకే అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా ఆయా నిర్మాణ దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను చెల్లిస్తున్నామని, వారం రోజుల వ్యవధిలోనే లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా అంకాపూర్ గ్రామంలో బీ.టీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యేలు, కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 26 బజార్ హత్నూర్**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారంగా ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు కూడా మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఎలుక రాజు, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రశాంత్, ప్రవీణ్, బాపురెడ్డి, రూప్చంద్, రఫీ, శేమిందర్ తదితరులు ఉన్నారు



# కిసాన్ నగర్ లో దుర్గామాత నిత్య పూజలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని దుర్గామాత వద్ద నిత్య పూజలు జరుగుతున్నాయి. పదవ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.



# జామియా మజీద్ యూత్ అధ్యక్షునిగా అల్తాఫ్ హుస్సేన్ ఎన్నిక

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత జామియా మజీద్ యూత్ అధ్యక్షునిగా అల్తాఫ్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మహబూబ్ పాష, గౌస్. ప్రధాన కార్యదర్శిగా ఆరిఫ్, సహాయ కార్యదర్శి అయూబ్, సమీర్. కోశాధికారిగా ఇమ్రాన్ సలహాదారులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన యూత్ కమిటీ జామియా మజీద్ అభివృద్ధి శ్రేయస్ సామాజిక సేవ అంకితభావంతో పనిచేయాలని ముస్లిం మైనార్టీ పెద్దలు దుబాయ్ మైను, షంషేర్, అల్లి, మేస్త్రి కరీం, ఎన్.హఫీస్, ఎన్. ఖాజా మైనద్దీన్, ఖదీర్ పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన యూత్ కమిటీని అభినందించి శాలువతో సన్మానించారు.



# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**

వీరనారి చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా, ఆత్మకూర్ మున్సిపాలిటీ కమిషనర్ చక్కని శశిధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, మాజీ,యువజన కాంగ్రెస్ నాయకుడు తులసి రాజు యాదవ్, ఈర్లదిన్నె శీను, రఫీ, షాలు టైగర్ సాయి రాఘువేంద్ర, మన్యం, అక్షర స్కూల్ దామోదర్, నాగేష్, అశోక్, మేస్త్రి వెంకటన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం వి కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# దుర్గామాత సన్నిధానంలో కుంకుమార్చనలు..

## వందలాది భక్తులకు అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండే దేవాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేద పండితులు హరీష్ శర్మ పంతులు నేతృత్వంలో కుంకుమ పూజలు, విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో నీరాజనం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 600 మంది భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాత అరణ్య మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ చింతోజు నారాయణకు పద్మశాలి సంఘం అధ్యక్షుడు తడక బాలకిషన్, యూత్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ చింతొజు రాజారాం, డాక్టర్ చింతొజు శంకర్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సంఘ నాయకులు గౌడ కృష్ణారి, శ్రీరామ్ మనోహర్, దొంత బాలరాజు, ఎనగందుల దశరథం, బిట్ల దేవానందం, గూడూర భరత్, తాటిపాముల లక్ష్మీనారాయణ, గౌడ మల్లేశం, గౌడ సహదేవ్, బండారి శ్రీకాంత్, గౌడ మహేష్, బిట్ల సాయి, మెరుగు భూమేష్, తడుక ప్రభాకర్, అర్చకులు ఆమంచి సత్యనారాయణ, వంశీ పాల్గొన్నారు.





# కల్తీ మద్యంపై ఉక్కుపాదంమోపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని బీఎస్పీ వినతి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మంచిర్యాల జిల్లా చుట్టుపక్కల మండల, పట్టణ ఇంకా కోల్ బెల్ట్ ప్రాంతాలలో అధిక కల్తీ మద్యం అమ్ముతున్నారని అలాంటి వాళ్లని ఉక్కు పాదంతో అణచివేచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్ల మద్యపాన నిషేద, ఆబ్కారి శాఖ అధికారి కేజీ నందగోపాల్ కి వినతి పత్రం అందజేసిన బీఎస్పీ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మద్యం అమ్మేవారు రానున్న దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని కల్తీ మద్యాన్ని అమ్మే అవకాశం ఉందని పండుగ సందర్భంగా అధిక ప్రజలు మద్యన్ని సేవించే అవకాశం ఉందని దానికి వ్యాపారులు అలుసుగా తీసుకొని కల్తీ మద్యాన్ని అమ్ముతున్నారని అలాంటి వ్యాపారులపై అప్కారి అధికారులు నిఘబెట్టి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కల్తీ కల్లు, గుడుంబా, తయారీ పై, ముడి సరుకు విక్రయదారుల పై ఎప్పటికప్పుడు నిఘ పెట్టాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా పుట్టుకొచ్చిన బెల్ట్ షాపులను కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాగం శ్రీనివాస్ బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు కుమ్మరి కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



# ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పలువురు ఉద్యోగులతో సరదాగా టేబుల్ టెన్నిస్ ను కలెక్టర్ ఆడారు. అన్ని జిమ్ పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ షురూ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 48 మద్యం షాపులకు శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గెజిట్ విడుదల చేశారు.

**అక్టోబర్ 18 చివరి తేదీ..**

ఈ నెల 26వ తేదీన టెండర్ అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ ఆఖరి గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. వచ్చే నెల 23న దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణా వీరవనిత చాకలి ఐలమ్మ

## -కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసిన రామచంద్రాపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఘన నివాళులు అర్పించారు రజక సంఘం అధ్యక్షులు చాకలి నర్సింహా ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్ మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్ గారెల్ల శ్రీశైలం నవీన్ గౌడ్ సామ్రాట్ మల్లేష్ హన్మంతు రమేష్ ప్రభు రజక సంఘం నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



# వైభవంగా బతుకమ్మ సంబురాలు..

## ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించగా, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.



# దుర్గామాత ఉత్సవాలను సందర్శించిన నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత దేవత మూర్తిని శుక్రవారం సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, ఆలయ చైర్మన్ మిడిదొడ్డి శరయ్య, నాయకులు చెవుల మల్లేశం, ఎల్లం, శీలం స్వామి, తాళ్లరాజు సందర్శించారు.



# "పోషణ్ మాహ్" లో భాగంగా రైల్వే స్టేషన్లో బ్రెస్ట్ ఫీడింగ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

మహిళ,శిశు,వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో "పోషణ్ మాహ్" కార్యక్రమాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ లో శుక్రవారం బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీమతి అరోమా సింగ్ టకోర్,ఆర్పిఎఫ్ ఐజి/పిసిఎస్సి/ఎస్సిఆర్,అమిత్ ప్రకాశ్ మిశ్రా (సీనియర్ డీఎస్సీ,నాందేడ్),జిల్లా సంక్షేమ అధికారి కె.మిల్కా,అష్ఫాక్ అబ్దుల్ (డీసీ,పోషణ అభియాన్) పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో బోరుబావి ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి ఎద్దడి నివారణ కోసం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాడ్స్ తో శుక్రవారం నూతన బోర్వెల్, సబ్ మెర్సవల్ పంప్ సెట్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, జిల్లెల్ల మల్లేశం, శక్తి కేంద్రం బెదుర ప్రశాంత్, బూత్ అధ్యక్షులు అజయ్ రాజు నరేష్ ,కుమార్, కుంట రవి, కస్తూరి నరేష్ బొప్పు విష్ణు, కస్తూరీ కార్తీక్ రెడ్డి లు పాల్గొన్నారు.



# అనాథ పిల్లలకు ఆయుష్మాన్ కార్డుల పంపిణీ,కలిసి మొదటిసారి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షాపిల్లలతో సహపంక్తి భోజనం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం అనాథ పిల్లలు,కోవిడ్ పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్ లతో కలెక్టర్ రాజర్షి షా సమావేశమయ్యారు.విద్యా,ఆరోగ్యం,వారి సమస్యలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు.అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు,ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి,పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ,8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని తెలిపారు.వసతి లేని అనాథ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ప్రతి మూడు నెలలకోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతీ ఒక్కరితో మాట్లాడించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్బీఎస్కే కాంపు ద్వారా పిల్లల రక్తపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని ఛాబ్రా,డీడబ్ల్యూఓ మిల్కా,డిసిపీఓ రాజేంద్రప్రసాద్,ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పాట రూపంలో పారిశుద్ధ్య మహిళా కార్మికుల ఆవేదన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

బకాయి జీతాలు చెల్లించాలి, పర్మినెంట్ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ స్వాగతోరణం చౌరస్తా వద్ద పారిశుద్ధ్య మహిళా కార్మికులు బతుకమ్మ ఆడుతూ పాటల రూపంలో తమ ఆవేదనను నివేదించారు.



# రూ.25.55 లక్షలతో దుర్గామాత అలంకరణ..

## -అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న పెద్ద చింతకుంట దుర్గామాత అమ్మవారు..

## -ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల పూజలు..

**దేవరకద్ర, సమయజ్యోతి సెప్టెంబర్ 26**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట లోని దుర్గామాతను శుక్రవారం గ్రామస్తులు రూ. 25,5550 లతో అలంకరించారు. ప్రతిరోజు గ్రామస్తులు గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను సాంప్రదాయ రీతిలో పలు పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే 5వ రోజు మహాలక్ష్మి దేవి అవతారం పురస్కరించుకొని దుర్గామాతను ఈ విధంగా లక్ష్మీదేవితో అలంకరించారు. దీంతో దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దీంతో అమ్మవారు అలంకరణలో భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. గ్రామ సౌభాగ్యం, దేశ సౌభాగ్యం కోసం ఈ విధంగా అలంకరించి అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. దుర్గామాత అమ్మవారి మడ్డపాన్ని కూడా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులతోపాటు గ్రామస్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

గడిలపై గళమెత్తి తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు వారి వారసులకు సైతం సమచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ వెంకటేష్ రజక సంఘం అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు



# కోయిల్ సాగర్ కు పోటెత్తిన వరద..

## -7 షెట్టర్లు తెరిచి దిగువకు నీటి విడుదల..

దేవరకద్ర, సమయజ్యోతి సెప్టెంబర్ 26

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం లోనున్న భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ కు శుక్రవారం వరద పోటెత్తింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుంది. ఇది ఇలా ఉండగా ప్రాజెక్టుల్లోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ళ వాగుల ఉధృతి కూడా బాగా పెరిగింది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. ముందు జాగ్రత్తగా సంబంధిత అధికారులు ప్రాజెక్టు 7 షెటర్లను ఫీట్ మేర తిరుచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు షెట్టర్లను తెరిచిన విషయం తెలిసిన పర్యాటకులు పెద్ద ఎత్తున కోయిల సాగర్ చూడడానికి తరలివచ్చారు. ప్రాజెక్టులో ఎక్కడ చూసినా కనుచూపు మేర మీరే కనిపిస్తుంది. దీంతో ప్రాజెక్టు నిండు కుండను తలపిస్తుంది.



# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

టాస్క్ ఫోర్స్ టీం మందమర్రి పోలీసులు మందమర్రి టోల్ ప్లాజా వద్ద ఉన్న రెస్ట్ ఏరియాలో నిఘా పెట్టడంతో ఆసిఫాబాద్ జిల్లా ఈజ్‌గావ్ గ్రామానికి చెందిన తరుణ్ సర్కార్ గంజాయిని మంచిర్యాల పట్టణ తిలక్ నగర్‌కు చెందిన షేక్ అజీజ్, వనం సాయి కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులకు గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం వారి వద్ద నుండి 750 గ్రాముల గంజాయి విలువ సుమారు 15 వేలు, నగదు 1వేయి, ఆటో, 3 స్మార్ట్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ లు మాట్లాడుతూ నేరస్తులకు పోలీసుల హెచ్చరిక, ప్రజలకు విజ్ఞప్తి పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలు గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పోలీస్ నిఘా కఠినంగా ఉంటుందని తెలిపారు. గంజాయి అమ్మినా, రవాణా చేసినా, వినియో గించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత ఇలాంటి మత్తు పదార్థాలకు ఆకర్షతులవుతున్నారని ఆకర్షితులై వారి విలువైన జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేసుకోవదని గంజాయి వంటి వ్యసనాలు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా చిత్తు చేస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు మీ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రజలను కోరేది ఏమిటంటే గంజాయి అమ్మకం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం మీకు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. అందించండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని అన్నారు. పట్టుబడిన ముగ్గురు నిందితుల పై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించమని తెలిపారు.





# ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి ఆర్టీసీ డిపో కొత్త మేనేజర్....

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 26, 2025,

పరిగి ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి,పరిగి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి ఎమ్మెల్యే %ఉ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కృష్ణమూర్తి కి అభినందనలు తెలియజేస్తూ, పరిగి ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. పరిగి డిపో అభివృద్ధి, ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడం, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు....







# భాగ్యదాయిని బతుకమ్మ

## ఆరవ రోజు అట్ల బతుకమ్మ...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....

నారాయణ పేట జిల్లా



బతుకమ్మ అనేది తెలంగాణకు ప్రత్యేకమైన పూల పండుగ, ఇది భాద్రపద అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. మండలంలోని శుక్రవారం కృష్ణ మరియు కున్సీ గ్రామాలలో ఆరవ రోజు అట్ల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.ఈ పండుగలో మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ గౌరీదేవిని ఆరాధిస్తారు. ఈ పండుగ భూమి, నీరు మరియు మానవుల మధ్య సంబంధాన్ని సూచిస్తుంది. రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనక ఉండే మర్మం ఇదే.ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలులో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు (షీత్సాఫలా పండ్లు అంటారు) కూడా ఈసమయంలో ఒక పెద్ద ఆకర్షణ. సీతాఫలాన్ని పేదవాని ఆపిల్ అంటారనేది తెలిసినదే. అలాగే జొన్న పంట కోతకు సిద్ధంగా తలలూపుతూ ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ బిడ్డను మోసే నవమాసాలు ప్రతీక కావున దీనిని సంతాన సాఫల్యత పండుగ గా కూడా వ్యవహరిస్తారు.తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.

# జైలు నుండి విడుదలైన దోమ మండల మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి....

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 26, 2025,

దోమ మండల మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, జైలు నుండి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కలిసేందుకు చంచల్ గూడ జైలుకు నియోజకవర్గంలోని అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.నాగిరెడ్డి విడుదల నేపథ్యంలో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయన భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై స్థానిక వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి....



# అంబేద్కర్ కళాభవన్ స్థలాన్ని పరిశీలించి మీకు న్యాయం చేస్తాం.

## ఢిల్లీ అధికార ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లా.



అంబేద్కర్ కళాభవన్ స్థలాన్ని పరిశీలించి పరిష్కరిస్తానని ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ అన్నారు. అంబేద్కర్ కళాభవన్ స్థలంలో ఉర్దూఘర్ నిర్మించాలని కొంతమంది దళితులు ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి కుట్రలు పన్నుతున్నారని డాక్టర్ అంబేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి చైర్మన్ సింగిరెడ్డి పరమేష్ మాదిగ, కన్వీనర్ పాతూరు రమేష్, అధికార ప్రతినిధి యాంకి రమేష్, రాజాగాని అశోక్ ఏపీ జితేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ కోసం 1992లో అప్పటి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి అంబేద్కర్ కళాభవన్ నిర్మించారని అన్నారు. నాటి నుండి నేటివరకు కళాభవన్ లో ప్రభుత్వం అనేక అధికారిక సమావేశాలు నిర్వహించారని అన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో అనేక సెమినార్లు సమావేశం నిర్వహించామని అన్నారు. అంబేద్కర్ కళాభవన్ స్థలంలో ఉర్దూఘర్ నిర్మించాలని కొంతమంది చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని కోరారు. ఉర్దూఘర్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయి వాటిలో నిర్మించుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. అంబేద్కర్ కళాభవన్ జోలికి రావద్దని అన్నారు. అంబేద్కర్ కళాభవన్ స్థలాన్ని పరిశీలించి పరిరక్షించాలని ఏపీ జితేందర్ రెడ్డి ఢిల్లీ అధికార ప్రతినిధి తెలంగాణ క్రీడల సలహాదారునికి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కళాభవన్ సమస్యను పరిశీలించి మీకు న్యాయం చేస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సారంగి లక్ష్మీకాంత్, బిసి నాయకులు గడ్డమీది గోపాల్, మహిళా విభాగం ఇంచార్జి శ్రీవల్లి కార్యదర్శి పడమటి యాదగిరి, విద్యార్థి విభాగం విజయ్ కుమార్, జగ్జీవన్ రామ్ గౌరీ గళ్ళ కృష్ణ, గాలన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

- ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యే కు సిపిఎం సూటి ప్రశ్న!
- రోడ్ల దుస్థితి పై సిపిఎం ఆధ్వర్యంలో మహా రాస్తారోకో
- భారీగా నిలిచిపోయిన వాహనాలు.
- ఇసుక అమ్మకం పై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు.

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 26 (సమయజ్యోతి)




చర్ల: ఇసుక లారీల వల్ల భద్రాచలం నుంచి చర్ల మీదుగా వెంకటాపురం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ద్వంసమై అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, శుక్రవారం నాడు సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మహా రాస్తారోకో నిర్వహించారు, దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు, భద్రాచలం ఎమ్మెల్యేకు నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదన్నారు,రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక లారీల వల్ల వచ్చే ఆదాయం పై ఉన్న శ్రద్ధ రోడ్ల నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా భద్రాచలం నియోజకవర్గంలో అబివృద్ధి ఆగిపోయిందన్నారు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు భద్రాచలం నుంచి వాజేడు కు వెళ్ళాలంటే 120కి, మీ ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని నాయకులు స్పష్టం చేయడంతో సుమారు గంటకు పైగా రాస్తారోకో కొనసాగింది,ఎస్ ఐ ఆందోళన వద్దకు వచ్చి నాయకత్వంతో చర్చలు జరిపారు,ఈ చర్చల్లో నాయకులు పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, ఇసుక లారీలను నియంత్రించాలని, శాశ్వతంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు,తహసీల్దార్,సిఐ లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు, అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ రాస్తారోకో ఆరంభం మాత్రమేనని అన్నారు, ప్రభుత్వం దిగి వచ్చి రోడ్ల సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ నెల 29న దుమ్ముగూడెం నుంచి భద్రాచలం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు,ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా కార్యదర్శి కాలంగి హరిక్రిష్ణ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్,బందెల చంటి, తాటి నాగమణి, శ్యామల చంద్రం,షారోని, వరలక్ష్మి, ముత్తయ్య, కాంతయ్య, సమ్మక్క, రాంబాబు,పూనెం నరసింహారావు, రమాదేవి, మల్లారపు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 26, 2025,

పరిగి పట్టణంలో వీర తెలంగాణలో పుట్టిన వీరవనిత, తెలంగాణ భూ పోరాటంలో ఉద్యమారాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, జేఏసీ రవి, కౌన్సిలర్ కృష్ణ, శ్రీనివాస్, నాగేశ్వర్, ఆంజనేయులు, సాయి తేజ, పృధ్వీ రాజ్, తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ భూ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ గారి పాత్ర విశిష్టమని, ఆమె వీరత్వం కొత్త తరాలకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు....





# నిష్కామక కర్మ ! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,సెప్టెంబర్26(సమయజ్యోతి):

యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

# వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

## వైద్యులు సూచనల మేరకు హైదరాబాద్‌కు రాక

అమరావతి,సెప్టెంబర్26(సమయజ్యోతి):

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు.. ఫీవర్‌తోనే ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.. ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.. అయితే, గత నాలుగు రోజులుగా వైద్యం చేయించుకుంటు-న్నా.. జ్వరం తీవ్రత తగ్గలేదు.. దగ్గు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు పవన్ కల్యాణ్.. వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో వైద్య పరీక్షలు చేయించుకోనున్నారు. అందుకోసం ఈ రోజు మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తనున్నారు పవన్ కల్యాణ్.. కాగా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' ఈ నెల 25వ తేదీన అంటే నిన్నే ప్రేక్షకుల ముందుకు రాగా.. బాక్సాఫీస్‌పై దండయాత్ర కొనసాగిస్తోంది. ఓజీ మూవీ ఫస్ట్ డే రికార్డు కలెక్షన్లు నమోదు చేసినట్టు- చెబుతున్నారు.. ఈ మూవీ ఇండియా బాక్సాఫీస్ వద్ద మొత్తం రూ.91 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది అంటు-న్నరాయి ట్రేడ్ వర్గాలు.. బుధవారం ప్రీమియర్స్ తో పాటు- డే1 గురువారం వసూళ్లు కలుపుకుని ఓజీ రూ.91 కోట్ల నెట్ కలెక్ట్ చేసిందంటు-న్నారు.. ఇక, ఈ మూవీ సూపర్ హిట్ అంటూ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు.. అయితే, ఓజీ ఫస్ట్ డే కలెక్షన్స్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

# ఆలయాల్లో శరన్నవరాత్రి శోభ

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ, బాసర, జోగులాంబ ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి వచ్చేనెల 2 వరకు ఆలయాల్లో మహోత్సవాలు జరుగనున్నాయి. పదిరోజుల పాటు రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరుని ఆలయంలో స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు శైలపుత్రి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని రకరకాల పూలతో అలంకరించారు. ఇక చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞానసరస్వతి ఆలయంలో, అలంపూర్‌లోని శక్తిపీఠం జోగులాంబ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాచల రాములవారి ఆలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజైన సోమవారం అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో ఆర్శనమిచ్చారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు శైలపుత్రి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో కమిషనర్‌కు బిజెపి నేతల మెమోరాండం.....

తాండూర్, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 26, 2025,

తాండూరు పట్టణ మున్సిపల్ కమిషనర్‌ను బిజెపి పట్టణ శాఖ ప్రతినిధులు కలసి, బతుకమ్మ, దేవీ నవరాత్రులు, దసరా పండుగల నేపథ్యంలో పట్టణంలో తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలపై మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో నేతలు మాట్లాడుతూ పండుగల సమయంలో పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, లైటింగ్, శానిటైజేషన్ వంటి అంశాలను సమర్ధంగా నిర్వహించాలని కోరారు. అలాగే, ప్రతి గల్లీ, కాలనీలో కుక్కల బెడద, అకాల వర్షాల కారణంగా డ్రైనేజీ సమస్యలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ సమస్యపై దృష్టి పెట్టాలని తెలిపారు.కమిషనర్, ప్రతినిధుల వినతిని సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు అప్రమత్తం చేస్తానని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోమ కృష్ణ, చెదిరి ప్రకాష్, కందనేలి సంగమేశ్వర్, చాకలి బిచ్చప్ప, చందు, బబ్లు తదితరులు పాల్గొన్నారు....






# మొబైల్ క్యాంటీన్ వాహనం అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే

దేవరకద్ర, సమయజ్యోతి సెప్టెంబర్ 26

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన ముబీనా బేగంకు శుక్రవారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు చందు గౌడ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొండాయిపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సిద్ధం గోడపత్రిక ఆవిష్కరించిన బీఎంపీ నేత పాత్లావత్ గట్ట్యా నాయక్

పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 26, 2025,

వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని కొండాయిపల్లి గ్రామంలో ఈ నెల 28వ తేదీన జరగనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, పరిగి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పాత్లావత్ గట్ట్యా నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న విగ్రహ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, తన వంతుగా 50,000 ఆర్థిక సహాయం అందించారు.పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ "రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాసాధనలో బీఎంపీ పార్టీ ఎప్పటికీ ముందుంటుంది. ఈ దేశంలో బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు సమాన హక్కులు, ఓటుహక్కు కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి. పార్టీ భేదాలు పక్కన పెట్టి, జిల్లా వ్యాప్తంగా అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, బీఎంపీ చేవెళ్ల పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి పాత్లావత్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షుడు కేతావత్ రవీందర్ నాయక్, జీబీ తండా అధ్యక్షుడు మూడవత్ రవీందర్ నాయక్, కొండాయిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు....



# జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

## సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష

గజ్వేల్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

# చాకలి ఐలమ్మకు కెసిఆర్ నివాళి

గజ్వేల్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మకి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

## ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

# విద్య,వైద్యాన్ని ప్రభుత్వమే చేపట్టాలి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28న రౌటండ్ టేబుల్ సమావేశం

అమరావతి,సెప్టెంబర్26(సమయజ్యోతి):

ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థను కొనసాగించాలని కోరుతూ.. జన విజ్ఞాన వేదిక, ప్రజా ఆరోగ్య వేదికల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి వైద్య రంగంలో నిపుణులు, వైద్యులు, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పి.వి రమేష్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్రానికి మంజూరైన 17 వైద్య కళాశాలల్లో 10 కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీ-కరించేందుకు ఇటీ-వల మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ చర్యను జన విజ్ఞాన వేదిక, ప్రజా ఆరోగ్య వేదికలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు- చెప్పారు. ఈ కళాశాలల నిర్మాణానికి అవసరమైన నిధుల్లో 60 శాతం కేంద్రం ఇస్తుండగా, రాష్ట్రం మరో 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉందని తెలిపారు. ఇందుకు రాష్ట్ర వాటా రూ.4,500 కోట్లు- అవసరం ఉండగా ఈ నిధులు ఇవ్వలేమంటూ.. రాష్ట్రం పిపిపి విధానం అమలు చేస్తామంటు-ందన్నారు. మంజూరైన 10 కళాశాలల్లో 8 వెనుకబడిన ప్రాంతాల్లోనే ఉన్నాయని చెప్పారు. వీటికి అనుబంధంగా 300 పడకల ఆసుపత్రులు ఏర్పాటు- చేయాల్సి ఉందన్నారు. ఇవి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటే పేదలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటు-లో ఉంటాయని తెలిపారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి జి.విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటు-లోకి లేకుండా పోతుందన్నారు. కొందరు ప్రైవేటు- వ్యక్తులకే ఈ విధానం వల్ల లాభం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమవుతున్న ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. తొలుత రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, కోశాధికారి మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రవి, సహాయ రిజిస్ట్రార్ కె.ఎస్ కోటేశ్వరరావు, లెనిన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజయంతి రోజే..దసరా మందు షాపులు బంద్ అంటూ బోర్డులు

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా.. ఈ పర్వదినాన రెండు రాష్ట్రాలప్రజలు ఫుల్ జోష్‌లో ఉంటారు. బంధుమిత్రులందరినీ తమ ఇళ్లకు ఆహ్వానించి సంతోషంగా దసరాను జరుపుకుంటారు. దసరా రోజున ముక్కా, సుక్కతో ఫుల్ ఖుషీ అవుతారు. అయితే, ఈసారి మాత్రం ఆ పరిస్థితి కనిపించేలా లేదు. ఎందుకంటే.. దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి. దీంతో ఆ రోజున మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధం. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఇప్పటికే చాలా వైన్స్ షాపుల వద్ద దసరా రోజున వైన్ షాప్స్ బంద్ అంటూ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ అంశంపై రీల్స్ మీద రీల్స్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు.. అసలే దసరా.. అక్టోబర్ 2న మందు బంద్ అనడంతో.. మద్యం ప్రియులు వైన్ షాపుల వద్దకు పరుగెత్తుకెళ్తున్నారు. ముందే స్టాక్ తీసుకెళ్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

## -బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ-కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం

## -రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు-ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్26(సమయజ్యోతి):

తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధి కారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243 , 243 తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలు లోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న కోటాను 42%కు పెంచే బిల్లు లు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

## -కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ -ప్రీమియం లేకుండా బీమా కవరేజ్

## -ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు-కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(సమయజ్యోతి):

దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమా ణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%ూా=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. ప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాటో చీఫ్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

## -నాటో లాంటి కీలక సంస్థల బాధ్యతగా వ్యవహరించాలి-నిరాధార, ఊహజనిత వ్యాఖ్యలు ఆమోదనీయం కాదు

## -నాటో చీఫ్ వ్యాఖ్యలకు భారత విదేశాంగ శాఖ కౌంటర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(సమయజ్యోతి):

నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె వ్యాఖ్యలకు భారత్? స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్? యుద్ధం విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటివి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది.ఉక్రెయిన్? యుద్ధంపై భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్? మాట్లాడుకున్నట్లు నాటో చీఫ్? మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలు చూశాం. అవన్నీ కూడా పూర్తిగా అవాస్తం, నిరాధారమైనవి. ఏ సమయంలో కూడా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్?తో ఈ విషయంపై మాట్లాడలేదు. అసలు ఇలాంటి చర్చలే జరగలేదు. నాటో లాంటి కీలక సంస్థల నాయకులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రధాని మోదీపై నిరాధార, ఊహజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదనీయం కాదు. ఇంతకుముందు చెప్పినట్లుగానే భారతీయ వినియోగదారులకు తక్కువ ధరకు అందేలా ఇంధన దిగుమతులు చేసుకుంటాం. భారత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాని తెలిపారు. అంతకుముందు ఉక్రెయిన్ యుద్ధంపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చెప్పారు. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్‌పై అమెరికా విధిస్తోన్న సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్ సుంకాలతో ఇబ్బందులు పడుతోంది. దీంతో పుతిన్‌కు భారత్? నుంచి ఫోన్ వెళ్లింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారనే దానిపై పుతిన్‌ను నరేంద్ర మోదీ ఆరా తీశారు" అని రుటే అన్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై మొదటగా 25శాతం సుంకాలు విధించింది అమెరికా. ఆ తర్వాత వాటిపై మరో 25శాతం పెనాల్టీ విధించి మొత్తం 50శాతానికి చేసింది. ఇలా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శిస్తున్నారు. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదని, ఈ రక్తపాతాన్ని ఆపేందుకు మరిన్ని శక్తివంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నానని తెలిపారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తుందని ట్రంప్? ఇప్పటికే పలుమార్లు అసహనం వ్యక్తంచేశారు. అయితే, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత్ చర్చలు జరుపుతూనే ఉంది.

# సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు

తిరుమల,సెప్టెంబర్26(సమయజ్యోతి):

శ్రీరివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహవాహనంపై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతమని పండితుల చెబుతున్నారు. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టు-దలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో గద్వాల పంచెలు

## ఏటా ఆనవాయితీగా సమర్పిస్తున్న నేతన్నలు

తిరుమల,సెప్టెంబర్26(సమయజ్యోతి):

శ్రీవేంకటేశ్వర స్వామీ వార్లకు మొదటి రోజు కట్టే పంచెలను చేనేత కార్మికులు సమర్పిస్తారు. నెల రోజులపాటు నియమనిష్టలతో నేసిన పంచెల్ని వేంకటేశ్వర స్వామీ వార్లకు కట్టించే సాంప్రదాయాన్ని గద్వాల రాజులు 350 ఏళ్ల క్రితం కొనసాగిస్తే, వారి వారసులు నేటికీ గద్వాల చేనేత కార్మికులతో పంచెలు నేయించి తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానమునకు సమర్పిసున్నారు. ఈ పంచెల్ని కట్టిన తర్వాత అర్చకులు స్వామి చెవిలో మూడు సార్లు ' గద్వాల ఏరువాడ జోడు పంచెలు వచ్చాయి ' అని చెపుతారు , ఆ తరువాత స్వామికి గద్వాల సంస్థానము వారితో హారతి ఇప్పించడము ఒక సాంప్రదాయముగా వస్తున్నది. నడిగడ్డగా పిలిచే గద్వాల ప్రాంతము కృష్ణా , తుంగభద్ర నదుల మధ్యలో ఉండటము వలన ఏరువాడగా, రెండు పంచెలు కాబట్టి జోడు అనే పదము వచ్చినదని చేనేత కార్మికులు చెప్పుతారు. వీటిని నేయడానికి నాణ్యమైన పట్టును, మిగితా భాగము నూలును వాడతారు . దీనికి అనుగుణముగా పంచేల అంచులకు ఎక్కువ భాగం ఎరుపు, ఆ పైన ఆకుపచ్చ , బంగారు వర్ణముల పట్టు వాడతారు. ఈ పంచెలు ఒక్కొకటి పది మీటర్ల పొడవు, రెండున్నర మీటర్ల వెడల్పుతో నేస్తారు.




# టీమిండియా టెస్ట్ టీమ్ నుంచి కరుణ్ నాయర్ ఔట్..

వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగు టెస్ట్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో అతనిపై వేటు పడింది. తాజాగా తన వేటుపై స్పందించిన కరుణ్ నాయర్ నిరాశ వ్యక్తం చేశాడు. తనను ఎందుకు తప్పించారో తెలియదని, సెలెక్టర్లనే అడగాలని తెలిపాడు.'నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మాటలు రావడం లేదు. దీని గురించి మీరు సెలెక్టర్లనే అడగాలి. ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో నేను 50 పరుగులు చేశాను. తొలి ఇన్నింగ్స్‌లో నేనే టాప్ స్కోరర్‌గా నిలిచాను. జట్టుకు నా వంతు సహాయ సహకారాన్ని అందించాను. ముఖ్యంగా ఆ మ్యాచ్‌లో మేం విజయం సాధించాం. కానీ సెలెక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. నాకు జట్టులో స్థానం ఉంటుందని భావించాను.ప్రస్తుతానికి నేను చేయగలిగేది కూడా ఏమీ లేదు. నేను మరింత కష్టపడాలి. నా కెరీర్ గురించి నేను చాలా క్లారిటీతో ఉన్నాను. నా సాయశక్తులా ప్రయత్నించాను. కానీ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని గౌరవించాలి. ఇప్పుడు నేను రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నాను.'అని కరుణ్ నాయర్ చెప్పుకొచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో తాము ఆశించిన రీతిలో రాణించకపోవడంతోనే కరుణ్ నాయర్‌పై వేటు వేసామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టు ప్రకటన అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేం మరింత నిలకడైన ప్రదర్శనను ఆశించాం. ఒక్క ఇన్నింగ్స్ గురించి మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం సమయంలో పడిక్కల్ కాస్త మెరుగైన ప్రదర్శన ఇవ్వగలడని మేం భావిస్తున్నాం. మేం అందరికీ 15-20 టెస్ట్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇవ్వలేం.'అని గవాస్కర్ సమాధానమిచ్చాడు. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభం కానుంది.

## వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.

## ముంబై ఇండియన్స్‌లోకి సునీల్ గవాస్కర్..?



సునీల్ గవాస్కర్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడాలనుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించాడు. తనను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకోవాలని ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కోరినట్లు తెలిపాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది.



## 9 ఫోర్లు, 12 సిక్సర్లతో వైభవ్ సంభవం

టీమిండియా అండర్ 19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన తొలి ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్‌లో 124 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన ప్రతాపం చూపించిన వైభవ్.. ఇప్పుడుమరోసారి తన బ్యాట్‌తో రుచి చూపించాడు. ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ 110 బంతులు ఎదుర్కొని 41.33 సగటు, 112.72 స్ట్రైక్ రేట్‌తో కేవలం 124 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లలో అతడి బ్యాట్ నుంచి 9 సిక్సర్లు, 12 ఫోర్లు వచ్చాయి. ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ అండర్-19 జట్టు సిరీస్ గెలుచుకుంది. సెప్టెంబర్ 24న బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో జరిగిన రెండవ యూత్ వన్డేలో భారత అండర్ 19 జట్టు ఆస్ట్రేలియా అండర్ 19 జట్టును 51 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా జట్టుకు వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70), విహాన్ మల్హోత్రా (74 బంతుల్లో 70), అభిజ్ఞాన్ కుందు (64 బంతుల్లో 71) అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా ఆస్ట్రేలియా 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(3/27, 4 ఓవర్లు) మూడు వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. మరోవైపు కనిష్క్ చౌహాన్ పది ఓవర్లలో రెండు వికెట్లు (2/50) తీసుకున్నాడు. ఆయుష్ మాత్రే రెండు బంతుల్లోనే డకౌట్ అయి పెవిలియన్‌కు చేరడంతో భారత్‌కు గొప్ప ఆరంభం లభించలేదు. ఆ తర్వాత విహాన్ మల్హోత్రా, వైభవ్ సూర్యవంశీతో కలిసి 111 బంతుల్లో రెండో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. సూర్యవంశీ 54 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. తన మైలురాయిని చేరుకున్న తర్వాత గేర్ మార్చి.. మొత్తంగా 68 బంతుల్లో 70 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అతడు అవుట్ అనంతరం విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు భారత్ 300 పరుగులు చేయడంలో సహాయపడ్డారు.

## పాక్ ఓవర్ యాక్షన్ ఆటగాళ్లపై నిషేధం



ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారిగా తలపడనున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. ఇప్పుడు, సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు హ్యాట్రిక్ విజయాలు సాధించి తన టైటిల్‌ను కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టైటిల్ పోరుకు ముందు పాకిస్తాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. అయితే, పాక్ ఇద్దరు ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ నిషేధం ఎదుర్కోవలసి రావొచ్చు. దీనికి ప్రధాన కారణం బయటపడింది. ఆసియా కప్ 2025లో టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ వింత చర్యలతో టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహానికి కారణమైంది. దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసి మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ సెప్టెంబర్ 26 శుక్రవారం జరుగుతుంది. ఇద్దరు ఆటగాళ్లు దోషులుగా తేలితే, వారిపై తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్ ఆడకుండా కూడా వారిని నిషేధించే అవకాశం ఉంది.సెప్టెంబర్ 21న దుబాయ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ సూపర్ ఫోర్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ రెండోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీ సాధించిన తర్వాత ఏకే 47 పేల్చుతూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో విమానాలను నేల కూల్చినట్లు సంజ్ఞ చేశాడు. బీసీసీఐ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కు ఫిర్యాదు చేసింది. ఈమెయిల్ తో పాటు హారిస్ రౌఫ్, సాహిబ్జాదా ఫర్హాన్ ల వీడియోలను కూడా పంపారు. ఈ సందర్భంగా, పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ ఏకే 47లా వేడుకను వివరించాడు.తన తుపాకీ వేడుక గురించి ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇది కేవలం వేడుక క్షణం మాత్రమే అని అన్నాడు. "నేను హాఫ్ సెంచరీ కొట్టిన తర్వాత పెద్దగా జరుపుకోను, కానీ అకస్మాత్తుగా ఈ రోజు జరుపుకోవాలని నాకు అనిపించింది. నేను అలాగే చేశాను. ప్రజలు దానిని ఎలా తీసుకుంటారో నాకు తెలియదు. నేను అది పట్టించుకోను" అంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో, ఫర్హాన్ ఉద్దేశపూర్వకంగా ఇలా చేశాడని, తనకు ఎటువంటి విచారం లేదని ఇప్పటికే పేర్కొన్నాడని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. "మేం పూర్తి పత్రాన్ని సిద్ధం చేసి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు పంపాం." %భజదీ% ఫిర్యాదు తర్వాత , సూర్యకుమార్ యాదవ్ విచారణ సెప్టెంబర్ 25న %×జజ% ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు జరిగింది. నివేదికల ప్రకారం, రిఫరీ సెప్టెంబర్ 26న తన తుది నిర్ణయాన్ని వెలువరించనున్నాడు. ఈ నిర్ణయం భారత కెప్టెన్‌కు వ్యతిరేకంగా జరిగితే , అతనికి హెచ్చరిక లేదా అతని మ్యాచ్ ఫీజులో ఒక శాతం జరిమానా విధించవచ్చు.



## భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని

### పాకిస్థాన్ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్

ఆసియా కప్ 2025 టోర్నీలో మరోసారి భారత్, పాకిస్థాన్ జట్లు తలపడున్నాయి. ఇరు జట్లు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటికే దాయాదీ దేశాలు రెండు సార్లు తలపడ్డాయి. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముచ్చటగా మూడోసారి భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడుతున్నాయి.ఆసియా కప్ చరిత్రలోనే భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఫైనల్లో భారత్‌ను ఓడిస్తామని పాకిస్థాన్ ఆటగాళ్లు సవాల్ విసిరారు. దాంతో ఈ మ్యాచ్‌పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది.హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ అన్నాడు. అయితే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మను త్వరగా ఔట్ చేస్తే భారత్‌ను ఓడించవచ్చని పాక్ ఆటగాళ్లకు సూచించాడు. 'భారత్‌తో మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యే మైండ్‌సెట్ నుంచి పాకిస్థాన్ ఆటగాళ్లు బయటకు రావాలి. బంగ్లాదేశ్‌పై ఎలా ఆడారో అలాగే భారత్‌ను ఓడించాలి. మొత్తం 20 ఓవర్లూ బౌలింగ్ చేయకుండా.. 10 వికెట్లు తీసేందుకు ప్రయత్నించాలి.ముఖ్యంగా అభిషేక్ శర్మను తొలి మూడు ఓవర్లలోనే ఔట్ చేయాలి. అప్పుడే భారత్‌పై ఒత్తిడి పెట్టవచ్చు. భారత్‌కు ఇప్పటి వరకు వచ్చిన ఆరంభాలన్నీ అభిషేక్ శర్మ అందించినవే. అభిషేక్ శర్మను ఔట్ చేయకపోతే మాత్రం పాకిస్థాన్ గెలవడం కష్టం. అభిషేక్ తప్పిదం చేయడం కూడా చాలా తక్కువ. కాబట్టి అతనిపై అటాకింగ్ బౌలింగ్ చేయాలి. అప్పుడే మిగతా భారత్ బ్యాటర్లు ఆచితూచి ఆడేందుకు ప్రయత్నిస్తారు. పరుగుల కోసం కష్టపడుతారు. అయితే భారత్ తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్కడ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నాడు. పాక్‌పై టాప్ క్లాస్ ఆటను ఆడాలని భారత్‌కు చెబుతాడు. చెత్త జట్టుతో దిగినా.. నాసికరంగా ఆడినా.. పాక్ ఫైనల్ చేరుకుంది. తుదిపోరులో మాత్రం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తారని భావిస్తున్నా.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు.

## భారత్‌ను రెచ్చగొట్టేందుకు ఆ సైగలు చేయలేదు పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్





అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ముందు పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాను ఎలాంటి తప్పిదం చేయలేదని గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హరీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన జెట్ ఫ్లైట్స్‌ను కూల్చేశామని ప్రేక్షకులకు తెలియజేస్తూ .. 6-0 అనే సంజ్ఞలు చేశాడు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడుల సమయంలో భారత్‌కు చెందిన 6 రాఫెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ అబద్దపు ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు ప్రపంచానికి చూపించలేదు. కానీ భారత్‌పై తామే యుద్ధం గెలిచామని సంబరాలు చేసుకుంది. భారత్‌తో మ్యాచ్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేస్తూ హరీస్ రౌఫ్ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతేకాకుండా కవ్వింపులకు పాల్పడుతూ భారత్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు.అయితే హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భారత అభిమానులు అతన్ని సోషల్ మీడియా వేదికగా ఏకీపారేసారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ వివరణ కోరగా.. తాను భారత్‌ను ఉద్దేశించి ఆ సంజ్ఞలు చేయలేదని వాదించినట్లు సమాచారం. హాఫ్ సెంచరీ అనంతరం గన్ ఎక్కుపెట్టి సంబరాలు చేసుకున్న పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్‌జాద్ ఫర్హాన్ సైతం.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తన సంబరాల వెనుక ఎలాంటి రాజకీయపరమైన చర్య లేదని, గతంలో ధోనీ, కోహ్లీ కూడా ఇలా సంబరాలు చేసుకున్నారని ఫర్హాన్ ఐసీసీకి వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరి మ్యాచ్ ఫీజులో ఐసీసీ కోత విధించే అవకాశం ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయనుంది. క్రికెట్ మ్యాచ్‌లో రాజకీయపరమైన విషయాలను ప్రస్తావించడం, సంజ్ఞలు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ఇక పాక్‌పై విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఐసీసీ మందలించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

## నవీన్ పోలిశెట్టి..అనగనగా ఒకరాజు

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ-జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.




## ఓజి విజయం ..

### సుజిత్ త్యాగాలకు నిదర్శనం

'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.



## ఓటిటిలోకి మళయాళ హిట్ మూవీ హృదయపూర్వం




విలక్షణ పాత్రలతో మెప్పించే మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం'. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు- వసూలుచేసిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సందీప్ బాలకృష్ణన్ (మోహన్‌లాల్)కు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆర్మీ కర్నల్ రవిచంద్రన్ గుండెను వైద్యులు అమరుస్తారు. అతడి ఆరోగ్యం కుదుటపడేవరకూ సహాయం చేయడానికి తోడుగా జెర్రీ (సంగీత్ ప్రతాప్)ను ఆస్పత్రి నియమిస్తుంది. సందీప్ తాను నడుపుతున్న క్లౌడ్ కిచెన్ వ్యవహారాలు చూసుకుంటూ ఉండగా, కర్నల్ రవిచంద్రన్ కుమార్తె హరిత (మాళవిక మోహనన్) అతడి దగ్గరకు వస్తుంది. తనకు నిశ్చితార్థం కుదిరిందని, ఆ వేడుకకు రావాలని కోరుతుంది. తొలుత రానని చెప్పినా, ఆ తర్వాత జెర్రీతో కలిసి సందీప్ పుణె వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హరిత నిశ్చితార్థం ఆగిపోవడానికి కారణం ఎవరు? కర్నల్ రవి భార్య, కుమార్తె హరిత.. సందీప్‌పై చూపిన ప్రేమ, ఆప్యాయత ఎలాంటి పరిస్థితులకు దారితీసింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి మరణించిన వేరొకరి అవయవాలను అమర్చడం ఒకరకంగా ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చినట్లే. ఈ నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో కథలు వచ్చాయి. 'హృదయపూర్వం' కూడా ఈతరహా నేపథ్యమే అయినా, దర్శకుడు సత్యన్ అంతికాడ్ దీనిని ఒక అందమైన ప్రయాణంలా తీర్చిదిద్ది ప్రేక్షకులను మెప్పించారు. అందుకే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ హిట్ అందుకుంది. కర్నల్ రవిచంద్రన్ గుండెను సందీప్‌కు అమర్చడంతోనే నేరుగా కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత నెమ్మదిగా సందీప్ నేపథ్యం, అతడి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించాడు. సందీప్, జెర్రీలు పుణె వెళ్లిన తర్వాత కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. అనుకోకుండా హరిత నిశ్చితార్థం ఆగిపోవడం, సందీప్ రెండు వారాల పాటు- పుణెలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తుంది. ఇక్కడినుంచి కథ రొమాంటిక్ టర్న్ తీసుకుంటుంది. హరిత ఇంటికి సందీప్ వెళ్లిన దగ్గరి నుంచి వారి మధ్య వచ్చే సన్నివేశాలు సరదాగా సాగిపోతూ చక్కటి వినోదాన్ని పంచుతాయి. అటు తల్లి, ఇటు- కుమార్తె సందీప్‌పై చూపే చొరవ, దానిని అతడు అర్థం చేసుకొనే తీరు, మధ్యలో జెర్రీ చేసే హంగామా అలరిస్తుంది. సందీప్‌ను వెతక్కుంటూ అతడి బావ పణికర్ పుణెకు వచ్చిన తర్వాత వినోదం పాళ్లు మరింత పెరుగుతాయి. ఒక బలమైన ఎమోషనల్ నోట్‌తో సినిమాను ముగించిన తీరు బాగుంది. సందీప్ బాలకృష్ణన్ వంటి పాత్రలు చేయడం మోహన్‌లాల్‌కు వెన్నతో పెట్టిన విద్య. అయితే, ఆ పాత్రకు ఎంత చేయాలో అంతే చేశారు. ఆయన చేసే ఒక్క ఫైట్ కూడా చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఇక చెర్రీగా సంగీత్ నవ్వులు పంచాడు. హరితగా మాళవిక మోహనన్, ఆమె తల్లి పాత్రలో సంగీత మాధవన్ నాయర్ ఒదిగిపోయారు. సందీప్ బావ పాత్రలో సిద్ధిఖీ నటన మరో హైలైట్. ఆయన ఉన్నంతసేపు స్క్రీన్‌పై నవ్వుల టపాసులు పేలుతూనే ఉంటాయి. సాంకేతికంగా సినిమా బాగానే ఉంది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతోంది.

## ఓటిటిలోకి వస్తున్న మదరాసి

అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.






## వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685